ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 02.05.2024 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆర్.ఎస్.ఎస్ మూల సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను రద్దు చేసినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని మంత్రి సీతక్క అభిప్రాయ పడ్డారు.
2. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్.ఎల్.సి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది.
3. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బి.ఆర్.ఎస్ అధ్యక్షులు కె.చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది.
4. తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. ఈ నెల 5వ తేదీ వరకు వడగాలుల ముప్పు ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది.

SITAKKA

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రాజ్యాంగం తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటే ప్రతి ఒక్కరికి హక్కుల రక్షణ సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆసీఫాబాద్ లో ఆమె ఈరోజు మీడియాతో మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతమే మనువాదమని ఆరోపించారు. ఆ సిద్ధాంతం మేరకు రిజర్వేషన్లు రద్దు చేసినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ భూములను రక్షించి, పేదలకు పంపిణీ చేస్తామన్నారు. తమ హయాంలో ప్రారంభమైన తుమ్మిడి హేటి ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

PTC

MLC NOTIFICATION

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమయింది. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఈ నెల 27న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్లు లెక్కించనున్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా చేయడంతో ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉపఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో నాలుగు లక్షల 60 వేల పైగా పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ ఉపఎన్నికకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది.

(shankar)

EC- KCR

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, BRS అధ్యక్షుడు కె.చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది. నిషేధం శుక్రవారం రాత్రి 8 గంటల వరకు అమలులో ఉంటుందని స్పష్టం చేసింది. నిషేధం అమలులో ఉన్న సమయంలో బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్‌షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడకూడదని పేర్కొంది. ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని నిర్దేశించింది. గతంలో కూడా కె.చంద్రశేఖరరావు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేశారని వివరించింది.

(PN)

POLL TIMINGS

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సమయాన్ని మరో గంట పాటు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరగనున్న 17 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో 119 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. వీటిలో 106 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ఆదిలాబాద్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ నిర్వహిస్తారు.

(PN)

ELECTIONS - KHAMMAM

ఖమ్మం లోక్ సభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం హోరెత్తిపోతోంది. ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం హోరా హోరీగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మధ్య ప్రధానంగా పోటీ ఏర్పడటంతో ఈ మూడు పార్టీల అగ్రనేతలు ఖమ్మం నియోజక వర్గం ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. మరో 9 రోజుల్లోనే ఎన్నికల ప్రచారాన్ని ముగించాల్సి ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎండను సైతం లెక్క చేయకుండా రోడ్ షోలు, బహిరంగ సభలు, ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు.

(PTC)

PONNAM PRABHAKAR - VEMULAWADA

రాష్ట్రంలో కాంగ్రెస్ పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నిన్న నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

(PTC)

VOTING - WARANGAL

వరంగల్ జిల్లాలో పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్న స్వీప్ అధికారులు వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా వరంగల్ లో మహిళలకు మెహందీ పోటీలు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాధాన్యత తెలిసేలా చేతులపై వివిధ డిజైన్ల రూపంలో మెహందిలను పెట్టి మహిళలకు అవగాహన కలిగించారు. ఈ మెహందీ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

(PTC)

HOME VOTING – KAMA REDDY

ఈ నెల 4,5 తేదీలలో హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. జిల్లాలో 85 సంవత్సరాలు పైబడిన 181 మంది వృద్ధులు , 258 మంది వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఇందుకోసం 25 ప్రత్యేక హోమ్ ఓటింగ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. 12 రూట్ల ద్వారా ఈ ప్రక్రియను కొనసాగించనున్నాట్లు వెల్లడించారు.

(PTC)

KAVITHA

ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ తీర్పును ప్రత్యేక కోర్టు వాయిదా వేసింది. ఈ నెల 6న తీర్పును వెల్లడించనున్నట్లు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా ప్రకటించారు. అదే రోజున ఈడీ, సీబీఐ కేసుల్లో ఒకే రోజు వేర్వేరుగా కవిత బెయిల్ పిటిషన్లపై తుది ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు జడ్జి తెలిపారు. ఇంతకు ముందు ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కే కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 7వ తేదీ వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్టు చేసింది.

(Shankar)

WEATHER

ఏరోజుకారోజు గత పదేళ్లలో ఎప్పుడూ నమోదుకానంత స్థాయిలో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. తెలంగాణలోని దాదాపు పది జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటింది. అత్యధికంగా నల్గొండలో 46.6 డిగ్రీలు నమోదైంది. ఇది

ఆందోళనకర పరిణామమని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఈ నెల 5వ తేదీ వరకు వడగాలుల ముప్పు ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది.

(Shankar)

HEAT WEAVES - NALGONDA

నల్లగొండ జిల్లాలో వరుసగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిన్న జిల్లాలోని చండూరు, మునుగోడు మండలాల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా 46.6డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదయింది. ఉదయం 8గంటల నుంచే సూర్యుడు నిప్పులు కకుతుండటం తో పాటు వడగాల్పులు వీస్తుండటం తో ప్రజలు బయటకు రావడానికే జంకుతున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా పెరిగి పోవడంతో రాతి వేళల్లో కూడా ఉక్కపోత తో ప్రజలు ఉక్కిరి బీక్కిరవుతున్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు బయటికి రావద్దని కలెక్టర్ దాసరి హరి చందన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

(PTC)

ఎండలతో అప్రమత్తంగా

రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున చాలా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే తప్పా బయటకు రాకూడదని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ప్రజలను కోరారు. ఎండల తీవ్రత రోజురోజుకు ఎక్కువవుతున్నందున జిల్లా ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత నుంచి తప్పించుకోవచ్చని, రోజు మంచి నీరు, కొబ్బరి నీరు, నిమ్మకాయ నీళ్లు, ఎక్కువగా తీసుకోవాలని అన్నారు.

పిటిసి అదిలాబాద్

KONDA SUREKHA - WARANGAL

ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ కచ్చితంగా అమలు చేస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ లో మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. ఇప్పటికే రైతు బంధు నిధులు 92 శాతం మంది రైతులకు అందాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాందున లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆదరించడానికి ఓటర్లు సమాయత్తమయ్యారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజాహితం విస్మరించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయని ఆరోపించారు.

(PTC)

KMR VINODKUMAR

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి బి.వినోద్ కుమార్ మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. కరీంనరగ్ అభివృద్ధిని కాంక్షించి ఓటెయ్యాలని వాకర్లకు విజ్ఞప్తి చేశారు. తాను పార్లమెంటు సభ్యునిగా ఉన్న కాలంలో జరిగిన అభివృద్దిని వివరించారు. కార్యక్రమం లొ నగర మేయర్ పై సునీల్ రావు , కార్పొరేటర్ వాల రమణారావు తదితరులు పాల్గొన్నారు.

(PTC)

జగిత్యాల జిల్లా

ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఎన్నికల సంఘం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పెంచిందని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. పోలింగ్ సమయం పెంపు వల్ల ఉద్యోగులు, వ్యాపారస్తులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

పిటిసి